క్లుప్తంగా

పెండింగ్ వేతనాలు అందించాలని వినతి



దామరగిద్ద: జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న మూడు నెలల వేతనం అందించాలని కోరుతూ.. గురువారం తహసీల్దార్ దయాకర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏపీఓ జయమ్మ, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎస్‌ఐగా విజయ్‌కుమార్

మద్దూరు: నూతన ఎస్‌ఐగా విజయ్‌కుమార్ గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన రాంలాల్ పేట ఎస్పీ కార్యాలయంలో బదిలీ కావడంతో గద్వాల ఎస్పీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న విజయ్ కుమార్ బదిలీపై ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. మండలంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతిభద్రలను కాపాడుతానన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు సమయం ఇవ్వాలి

నారాయణపేట ఎడ్యుకేషన్: ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షల్లో సీసీ కెమెరాలను రద్దు చేయాలని గురువారం జిల్లా ప్రైవేట్ కళాశాలల యాజమాన్య సంఘం రాష్ట్ర ఈసీ మెంబర్ ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. వచ్చేనెల 3న జరిగే ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరపాలని ఇంటర్ బోర్డు కొత్త నిబంధనలు పెట్టడం జరిగిందని, దీంతో విద్యార్థులు మానసిక ఆందోళనకు గురవుతారన్నారు. ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలో సీసీ కెమెరాలు పెట్టడం ద్వారా విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారన్నారు. కార్యక్రమంలో ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యం అధ్యక్షురాలు శేషమ్మ, కార్యదర్శిఅంజిరెడ్డి, రామకృష్ణ, వెంకటటేశ్వర్లు, తాయప్ప, లక్ష్మీకాంత్ పాల్గొన్నారు.

కెనాల్‌కు సేకరించిన భూమి సర్వే



కృష్ణా: మండలంలోని గుడెబల్లూర్ శివారులో సంగెంబండ ప్రాజెక్ట్ హైలెవల్ కెనాల్ నిర్మాణానికి సేకరించిన భూమిని గురువారం సర్వే చేసినట్లు తహసీల్దార్ వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు ఇరిగేషన్ అధికారులతో కలిసి గతంలో భూ సేకరణ చేసి పంచనామ నిర్వహించినట్లు తెలిపారు. ఆర్‌ఐ అమర్ నాథ్‌రెడ్డి, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

మక్తల్: ఉద్యోగాలను క్రమబద్దీకరించాలని, కనీస వేతన రూ. 26వేలు చెల్లించాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కిరణ్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం మున్సిపల్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.. పని గంటలు తగ్గించాలని, పీఎఫ్, ఈఎస్‌ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి కిరణ్, కొలిమి రాములు, గంగన్న, ఆశన్న, రవి, బాలు, కృష్ణయ్య, శంకరమ్మ, రామలింగం, ఆంజనేయులు పాల్గొన్నారు.

మద్దూరు: మున్సిపాలిటీ, పంచాయతీలో పని చేస్తున్న కార్మికులకు రెగ్యులరైజ్ చేసి సమాన పనికి సమాన వేతనం అందజేయాలని డిమాండ్ చేశారు. గురువారం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కిరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింహ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజుకు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. నర్సింహులు, ఆంజనేయులు, భీములు, మహిపాల్, మొగులయ్య, రాములమ్మ, రాజు, సాయమ్మ పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

ధన్వాడ: మండలంలోని మందిపల్లికి చెందిన వెంకటయ్య ఇటీవల మృతి చెందారు. గురువారం గ్రామస్తులు బాధిత కుటుంబానికి పరామర్శించారు. అనంతరం మృతుడి భార్య విజయలక్ష్మికి ఆర్థిక సాయంగా రూ.1.65 లక్షలను అందజేశారు. కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, ప్రమిల, రఘుపతిరెడ్డి, బాల్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



దళారులకు అమ్మి మోసపోవద్దు

- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



నర్వలో కంది కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

నర్వ: కందులను దళారులకు అమ్మి రైతులు మోసపోకుండా పీఏసీఎస్ ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం మండలంలోని కంది కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.. మండలంలో 9223 ఎకరాల్లో కందిపంటను సాగుచేస్తున్నారని, ఇప్పటికే అమ్ముకున్న వారు కాకుండా ఇక ముందు ప్రభుత్వం అందించిన రూ.7550 మద్దతు ధరకు పంటను అమ్ముకుని లబ్ధి పొందాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకుల చెన్నయ్యసాగర్, జగన్‌మోహన్‌రెడ్డి, జగదభిరాం రెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

మహాత్ముడి అడుగుజాడల్లో నడుద్దాం

మక్తల్: జాతిపిత మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడుద్దామని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం పట్టణంలోని బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ గాంధీ మార్గంలో నడిచి ఆయన సాధన కోసం కృషి చేయాలన్నారు. లక్ష్మారెడ్డి, ఎండీ సలీం, చంద్రకాంత్‌గౌడ్, గణేష్ కుమార్, నర్సింహాగౌడ్, రిటైర్డు ప్రిన్సిపాల్ సుదర్శన్‌రెడ్డి, శ్రీహరి పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి



బొమ్మన్ పాడులో మాట్లాడుతున్న ఎస్‌ఐ రాయుడు



వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

నారాయణపేట రూరల్: రోడ్డుపై నడిచే పాదచారులు, వాహనదారులు తప్పకుండా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని ఎస్‌ఐ రాయుడు సూచించారు. గురువారం రూరల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మండలంలోని బొమ్మన్ పాడు గ్రామ జెడ్పీ స్కూల్లో నిర్వహించిన అవగాహన సదస్సుకు వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.. రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వాహనాలు నడిపే సమయంలో తప్పకుండా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలన్నారు. అతివేగంగా నడపడం, సెల్‌ఫోన్ డ్రైవింగ్, మద్యం తాగి వాహనాలు నడపడం నేరమన్నారు. వాహనాలను ఓవర్ టేక్ చేసే సమయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. అదేవిధంగా సైన్ బోర్డ్, సిగ్నల్స్, సైబర్ నేరాలు, షీ టీం తదితర విషయాలను తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

హెల్మెట్ తప్పని సరిగ్గా వాడాలి..

మరికల్: వాహనదారులు తప్పనిసరిగ్గా హెల్మెట్ ధరించాలని ఎస్‌ఐ రాము అన్నారు. గురువారం మండలంలోని ఎస్‌బీఐ బ్యాంకు ఎదుట వాహనదారులకు అవగాహన కల్పించారు. బైకులు నడిపించే వారు హెల్మెట్ తప్పనిసరిగ్గా వాడాలన్నారు. ప్రమాదాలు జరిగిన సమ యంలో హెల్మెట్ ప్రాణాలను కాపాడుతుందన్నారు. సిబ్బంది రియజ్, భీమ్లానాయక్ పాల్గొన్నారు.

యోగాతో ఆరోగ్యానికి మేలు..

నారాయణ పేట టౌన్: సూర్య నమస్కారాలు ప్రతి నిత్యం సాధన చేయడంతో శారీరకంగా మానసికంగా, ఆరోగ్యవంతంగా ఉండటానికి దోహదపడుతుందని డాక్టర్ చంద్రమోహన్ అన్నారు. గురువారం పట్టణంలోని సిటిజన్స్ క్లబ్‌లో జరిగిన సామూహిక సూర్య నమస్కారాల ప్రదర్శనలో పాల్గొని మాట్లాడారు. యోగా సమితి ఆధ్వర్యంలో ప్రతి రోజు ఉదయం 5:30 నుంచి 7 గంటల వరకు యోగా శిక్షణ కొనసాగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ పాల్గొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజేంద్ర లహోటి, వెంకటయ్య, యశ్వంత్ బల్‌వీర్, సుదర్శన్, బాలప్ప పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరం



మరికల్: మరికల్ యువక మండలి ఆధ్వర్యంలో 22మందికి మహబూబ్‌నగర్‌లో ఉచిత కంటి చికిత్సలు విజయవంతంగా పూర్తి చేశారు. కంటి చికిత్సలు చేయించుకున్న వారిని గురువారం యువక మండలి సభ్యులు మహబూబ్‌నగర్ నుంచి మరికల్‌కు తీసుకొచ్చారు. అనంతరం వారి ఇళ్లకు పంపించారు. యువక మండలి సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

రక్తదానం.. ప్రాణదానంతో సమానం



రక్తదానం చేస్తున్న అధికారులు

కోస్గిరూరల్: రక్తదానం అందక ఎందరో రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని రక్తదానం.. ప్రాణదానంతో సమానమని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు, మండల తహసీల్దార్ శ్రీనివాసులు అన్నారు. గురువారం మండలంలో అమరవీరుల దినోత్సవం సందర్భంగా చేపట్టిన రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. నాయకులు, అధికారులు, వివిధ గ్రామాల ప్రజలు, దాదాపు 225మంది రక్తదానం చేశారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ శ్రీధర్, ఎంఈఓ శంకర్‌నాయక్, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, మండల లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు పూర్ణచంద్ర యాదవ్ పాల్గొన్నారు.

పీఎఫ్‌లో తప్పులుంటే సరిచేయాలి



నర్వ: బీడీ కార్మికులకు పీఎఫ్‌లో తప్పులుంటే వెంటనే సరిచేయాలని టీయూసీఐ బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు అరుణ్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని లంకాల్‌లో బీడీ కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు.. 25 ఏళ్లుగా యాజమాన్యాన్ని ఒప్పించి సాధించుకున్న పీఎఫ్‌లో చాలా తప్పులున్న కారణంగా క్లయిమ్ చేసుకునేందుకు కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. దరఖాస్తు చేసుకున్న కార్మికులకు తప్పులను సవరించి అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. లక్ష్మీ, సునీత, భాగ్య, మనేమ్మ, లక్ష్మమ్మ, తిరుపతమ్మ, మన్యం, పాల్గొన్నారు.

రెండు గంటల్లో యువతి ఆచూకీ లభ్యం

నారాయణపేట రూరల్ : ఇంట్లో చెప్పకుండా వెళ్లిన ఓ యువతి ఆచూకీ పోలీసులు రెండు గంటల్లో కనుక్కొని బంధువులకు అప్పగించారు. రూరల్ ఎస్సై రాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని అంతవర గ్రామానికి చెందిన గీత ఏడాది క్రితం అదే గ్రామానికి చెందిన రాఘవేంద్రతో వివాహమయ్యింది. గురువారం పరీక్ష ఫీజు చెల్లించడానికి నారాయణపేటకు వెళ్తున్నట్లు చెప్పి బయటకు వచ్చింది. ఈ క్రమంలో చీకటి పడుతున్న ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గీత సెల్ కు ఫోన్ చేశారు. ఫోన్ లిఫ్ట్ చేసిన తను ఏడవడం, ఎలాంటి సమాచారం చెప్పకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు రూరల్ పోలీసులను ఆశ్రయించారు. వెంటనే ఎస్సై రాయుడు ఆమె సెల్ నంబర్ ను ఐటీ కోర్ ఇన్చార్జ్ శ్రీనివాస్‌తో మాట్లాడి ట్రేస్ చేశారు. అప్పటికే తన సిబ్బందిని వాహనాలతో సిద్ధం చేశారు. అయితే దాదాపు 167 కిలోమీటర్ల దూరంలో ఉన్నట్లు కనిపించడం, హైదరాబాద్ చందానగర్ ఏరియాలో లొకేషన్ గుర్తించారు. వెంటనే ఎస్సై సైబరాబాద్ పోలీసులను సంప్రదించి సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇచ్చారు. వారి సహాయంతో యువతిని గుర్తించి పిఎస్ కు తీసుకెళ్లారు. విషయం రూరల్ ఎస్సై ద్వారా కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో వెంటనే హైదరాబాదులో ఉన్న వారి బంధువులు వెళ్లి ఆమెను గ్రామానికి తీసుకు వచ్చారు. దీంతో రాత్రి 9 గంటలకు వచ్చిన ఫిర్యాదును 11 గంటల లోపు చేదించి యువతిని కుటుంబ సభ్యులకు అప్పగించడం పట్ల ఎస్పీ యోగేష్ గౌతమ్, డి.ఎస్.పి లింగయ్య ఎస్సై ని అభినందించారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం..



ఊట్కూరులో వినతిపత్రం అందిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



మరికల్‌లో గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

మక్తల్: మోసపూరిత హామీలు ఇచ్చి అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలని కోరుతూ గురువారం పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి బీఆర్‌ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. నర్సింహాగౌడ్, రాజేష్‌గౌడ్, శ్రీనివాస్ గుప్తా, మహిపాల్‌రెడ్డి, వెంకటయ్య పాల్గొన్నారు.

- పేటలోని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 420రోజులు గడిచిన హామీలు అమలు చేయనందుకు నిరసనగా జిల్లాలోని గాంధీ విగ్రహానికి పట్టణ అధ్యక్షుడు విజయ్ సాగర్ వినతి పత్రం అందజేసి మాట్లాడారు.. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి రాహుల్ గాంధీ ప్రజలకు మోసపూరిత హామీలు ఇచ్చారన్నారు.

పట్టణంలోని రామాలయం చౌరస్తాలో..

కోస్గి రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరచడంలో పూర్తిగా విఫలమైందని బీఆర్‌ఎస్ నాయకులు వెంకట్ నర్సింహులు, సాయిలు అన్నారు. పట్టణంలోని రామాలయం చౌరస్తాలోని గాంధీ విగ్రహానికి వినతిపత్రాన్ని అందించారు.

గద్దె దించితేనే ప్రజలకు న్యాయం..

మరికల్: కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించితేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తిరుపతయ్య అన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల ముందు ఉంచేందుకు వినుత్నంగా గాంధీ విగ్రహానికి వినతి పత్రాలు అందజేసినట్లు తెలిపారు.

ఊట్కూరు: మండలంలోని గాంధీ విగ్రహానికి గురువారం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ అరవింద్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 420 రోజులు అయిన ఆ పార్టీ ఇచ్చిన హామీలు ఇప్పటి వరకు ఏ ఒక్క నెరవేరలేదని ఆరోపించారు. ఆనంద్, తరుణ్, శివ, రహీం పాల్గొన్నారు.

మహాత్ముడి ఆశయ సాధనకు కృషి

సాక్షి, నెట్‌వర్క్: గాంధీ ఆశయ సాధనకు ప్రతిఒకరూ కృషి చేయాలని అధికారులు, ఉపాధ్యాయులు, పలువురు వక్తలు అన్నారు. గురువారం మహాత్ముడి వర్ధంతిని పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాల వద్ద ఘనంగా నివాళులర్పించారు. పట్టణంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి మార్కెట్ చైర్మన్ ఆర్.శివారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో

మరికల్: మహాత్మాగాంధీ వర్ధంతిని మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వర్ధంతిని పురస్కరించుకుని గురువారం గాంధీజీ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



నారాయణపేటలో నివాళులర్పిస్తున్న మార్కెట్ చైర్మన్ ఆర్ శివారెడ్డి తదితరులు

అభివృద్ధి పనులకు భూమి పూజ



కోస్గిలో భూమి పూజ చేస్తున్న అధికారులు, నాయకులు

కోస్గి రూరల్/కొత్తపల్లి: పట్టణంలోని పలు అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమాన్ని కడా అధికారి వెంకట్ రెడ్డితో కలిసి నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి గురువారం ప్రారంభించారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతిగదులు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.. ప్రజలకు మెరుగైన పాలన అందించేవిధంగా అధికారులు పనిచేయాలని తిరుపతిరెడ్డి అధికారులను సూచించారు. వేణుగోపాల్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన అనంతరం శాలువాతో సత్కరించారు. అలాగే కొత్తపల్లిలో పంచాయతీ భవనంలో తాత్కాలిక ఎంపీడీఓ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి ఎంపీడీఓగా మద్దూరు ఎంపీడీఓ నర్సింహారెడ్డి వీరి సమక్షంలో బాధ్యతలు చేపట్టారు. ఆయా కార్యకార్యక్రమాల్లో ఎంపీడీఓ శ్రీధర్, తహసీల్దార్‌లు శ్రీనివాస్, భాస్కర్‌స్వామి, పీఏసీఎస్ చైర్మన్ భీంరెడ్డి, విక్రంరెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షుడు బెజ్జురాములు, ఏఈలు వీలోక్, అంజిరెడ్డి , ఏఎంసీ చైర్మన్ భీములు, పీఏసీఎస్ చైర్మన్ నర్సింహ, రఘుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళాల సేకరణ



నారాయణపేట రూరల్: మండలంలోని జాజాపూర్‌లోని శివాలయం అభివృద్ధికి శివ స్వాములు విరాళాలను సేకరించారు. గురువారం ఆ గ్రామంలోని పలువురు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన దాతలు అశోక్ గౌడ్ రూ. 50వేలు, చంద్రశేఖర్ రూ.11 వేలు, కనకప్ప రూ. 25 వేలు, ఆనంద్ రూ. 5వేలు, నర్సింహులు రూ.5వేలతో పాటు మరి కొందరు శివాలయ అభివృద్ధికి విరాళాలు అందజేశారు. స్వాములు నవీన్ గౌడ్, ప్రశాంత్, వెంకటేష్, మహేష్, కనకప్ప, నరేందర్ పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి



కొత్తపల్లిలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

కొత్తపల్లి: కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రభుత్వం కృషి చేస్తుందని డాక్టర్ సత్యప్రకాష్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని వివిధ గ్రామాల్లో కుష్టు వ్యాధి నివారణ దినోత్సవాన్ని వైద్యసిబ్బందితో కలిసి జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో కుష్టు వ్యాధి నిర్మూలనలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం వ్యాధి నిర్మూలనకై గ్రామస్తులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డాక్టర్ సుమన, ఎంఎల్‌హెచ్‌పీ ఎస్ అనసూయ, ఏఎన్ఎం, పంచాయతీ కార్యదర్శి, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

2న పూసల్ పహాడ్ టాలెంట్ టెస్ట్

కోస్గి రూరల్: పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు ఫిబ్రవరి 2న పూసల్ పహాడ్ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు శేరి కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని మండలాల్లో పరీక్ష కేంద్రం ఉంటుందని, 150 మార్కులకు మల్టిపుల్ చాయిస్ విధానంలో బబ్లింగ్ చేయాలని, రెండు గంటల సమయం ఉంటుందన్నారు. విద్యార్థులు సంబంధిత పాఠశాలల హెచ్‌ఎంల వద్ద పేర్లు నమోదు చేయించుకోవాలని సూచించారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణం



ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

దామరగిద్ద: మండలంలోని ఆశన్‌పల్లిలో శివపార్వతుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. స్థానిక శివాలయంలో శక్తిపీఠం ఆధ్వర్యంలో మహాపూజ, కల్యాణం తదితర పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో శివకుమార్ స్వామి, నారాయణ స్వామి, రవీందర్‌రెడ్డి, దశరథ్‌రెడ్డి, నవీన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉత్తమ సేవతోనే గుర్తింపు

మద్దూరు: ప్రస్తుత పరిస్థితుల్లో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉద్యోగ సవాళ్లతో కూడుకున్నదని, ప్రజలకు అందుబాటులో ఉత్తమ సేవలు అందించడంతోనే గుర్తింపు వస్తుందని డీపీఓ కృష్ణ తెలిపారు. గురువారం మండలంలోని రెనివట్ల గ్రామ కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి పదవీ విరమణ కార్యక్రమం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించగా.. ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు గ్రామకార్యదర్శిని సన్మానించారు. కార్యక్రమంలో కమిషనర్ నాగరాజు, ఎంపీడీఓ నర్సింహారెడ్డి, ఎంపీఓ రామన్న, తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా వికారాబాద్ రైల్వే లైన్ పనులు చేపట్టాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

దామరగిద్ద: కేంద్ర ప్రభుత్వం కృష్ణా వికారాబాద్ రైల్వే లైన్ పనులు చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని ఆశన్‌పల్లిలో మండల స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఫిబ్రవరి నుంచి ప్రారంభం కానున్న బడ్జెట్ సమావేశాల్లో పేట జిల్లా అభివృద్ధికి రూ. 500 కోట్ల ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేపట్టాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు గోపాల్, బాల్‌రాం, అంజిలయ్యగౌడ్, జోషి, అరుణ్, నర్సింహ, హన్మంతు పాల్గొన్నారు.

ఘనంగా చిట్టెం జన్మదిన వేడుకలు



మక్తల్ ఆలయంలో పూజలు చేస్తున్న చిట్టెం రామ్మోహన్‌రెడ్డి బీఆర్‌ఎస్ నాయకులు

మక్తల్: నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పని చేస్తానని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని శ్రీ పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో ఆయన జన్మదినం సందర్భంగా చిట్టెం దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలుచేసి మొక్కులు చెల్లించుకున్నారు. నియోజకవర్గంలో పలువురు నేతలు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. నర్సింహాగౌడ్, రాజేష్‌గౌడ్, ఎల్లారెడ్డి, మహిపాల్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

స్వీట్ల పంపిణీ..

మరికల్: మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చౌరస్తాలో కేక్‌కట్ చేసి గ్రామస్తులకు స్వీట్లను పంపిణీ చేశారు. తిరుపతయ్య, శేఖర్, కృష్ణారెడ్డి, బసంత్, రామస్వామి, సురేఖ, రవి, ప్రకాశ్‌శెట్టి, నారాయణ, పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రధాత చిట్టెం

నర్వ: మండలంలోని చిట్టెం జన్మదినం సందర్భంగా పీహెచ్‌సీలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు జయరాములు శెట్టి, దండు అయ్యప్ప, శంకర్ పాల్గొన్నారు.

విద్యార్థుల జీవితాలతో చెలగాటం



రోడ్డుపై రాస్తారోకో చేస్తున్న నాయకులు

ధన్వాడ: కలుషిత ఆహారం అందించి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్‌గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని బీజేపీ, ఏబీవీపీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. మధ్యాహ్నభోజనం సరిగ్గా చేయకుండా కలుషితంగా చేయడంతో విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని అన్నారు. వెంటనే వంట ఏజెన్సీని తొలగించాలని డిమాండ్ చేశారు. అనంతరం పాఠశాలలో వంట గదిని పరిశీలించారు. నాయకులు ఉదయభాను, ఉమేష్, మల్లయ్య, సురేందర్, రఘువేందర్‌గౌడ్, విష్ణు, ఏబీవీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.